విద్యారుణ శిబిరాలు నిర్వహించాలి

● బ్యాంకులు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలి : కలెక్టర్ అనుదీప్

హైదరాబాద్ సిటీ, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): విద్యారుణ శిబిరాలు నిర్వహించి నిరుపేద తల్లిదండ్రులకు తక్షణమే సాయం అందించాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బ్యాంకర్లను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం డీసీసీ, డీఎల్‌ఆర్‌సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకుల వారీగా రుణ లక్ష్యాలు, సాధింపులపై కలెక్టర్ సమీక్షించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో విద్యారుణాలు రూ.1203.84 కోట్లు లక్ష్యంగా ఉండగా.. ఇప్పటివరకు కేవలం రూ. 131.95 కోట్లు (10.96 శాతం) మాత్రమే అందించడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. బ్యాంకులు తక్షణమే ప్రత్యేక శిబిరాలు నిర్వహించి నిరుపేదలకు విద్యా రుణాలు అందించి ఆదుకోవాలన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి జిల్లా వార్షిక క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ. 55,908.22 కోట్లు కాగా.. రూ. 37,185.65 కోట్లు సాధించడం జరిగిందని, బ్యాంకులు నెల వారీగా టార్గెట్ నిర్దేశించుకుని అర్హులకు రుణాలను అందించాలని సూచించారు. స్వానిధి ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సకాలంలో రుణాలు అందించాలని సూచించారు. సమావేశంలో ఆర్‌బీఐ ఏజీఎం ఆర్.గోమతి, నాబార్డ్ డీడీఎం హర్ష రఘురాం, ఎల్‌డీఎం జీఎం సుబ్రహ్మణ్యం, వివిధ శాఖల అధికారులు, జిల్లా పరిశ్రమ కేంద్రం జనరల్ మేనేజర్లు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధికి ఇతోధిక సాయం చేయండి

● కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు బీజేపీ నేత సుభాష్ వినతి


నిర్మలా సీతారామన్‌తో మాట్లాడుతున్న సుభాష్

హైదరాబాద్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): తెలంగాణ అభివృద్ధికి ఇతోధికంగా సాయం చేయాలని కేంద్ర ఆర్థికమంత్రి నిరలాసీతారామన్‌ను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.వి. సుభాష్ కోరారు. బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు గణనీయం గా పెంచాలని విజ్ఞప్తి చేశా రు. శుక్రవారం ఢిల్లీలోని ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన సుభాష్, ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని సుభాష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీ ఎన్నికల్లో బీజేపీ 8 స్థానాలను కైవసం చేసుకోవడంతోపాటు 35.02శాతం ఓటుబ్యాంకు సాధించిందని ఆయన వివరించారు. తెలంగాణాలో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషిచేయాలని నిర్మలా సీతారామన్ సూచించారని సుభాష్ పేర్కొన్నారు.


సమావేశంలో అభివాదం చేస్తున్న యూనియన్ నాయకులు

ఐఎన్‌టీయూసీకి అనుబంధంగా జీహెచ్‌ఎంసీటీఈయూ

హైదరాబాద్ సిటీ, జూన్ 14(ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ తెలంగాణ ఎంప్లాయీస్ యూనియన్(జీహెచ్‌ఎంసీటీఈయూ)కు ఐఎన్‌టీయూసీ అనుబంధ సంఘంగా గుర్తింపు దక్కిందని యూనియన్ అధ్యక్షుడు వెంకటేష్ తెలిపారు. శుక్రవారం చిక్కడపల్లిలో నూతన కార్యవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. కొత్తగా ఎన్నికైన కార్యవర్గానికి పలు సర్కిళ్లకు చెందిన జవాన్లు మద్దతు తెలిపారు. సమావేశంలో సలహాదారులు నాగన్నగౌడ్, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, ఉపాధ్యక్షులు అమరేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

అపోహలు వీడి రక్తదానం చేయాలి


రక్త దాతలను సన్మానిస్తున్న నిమ్స్ వైద్యులు

సనత్‌నగర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): అపోహలు వీడి అందరూ రక్తదానం చేయాలని నిమ్స్ డైరెక్టర్ నగరి బీరప్ప పిలుపునిచ్చారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నిమ్స్ బ్లడ్ బ్యాంకులో బ్లడ్ బ్యాంక్ ఏఈ శాంతితో కలిసి రక్తదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద్భంగా రక్త దాతలు వారి సేవలు, రక్త దానం చేయడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి చెప్పారు. రక్తదానంపై ఉన్న అపోహలను తొలగించారు. కార్యక్రమంలో ఆస్పత్రిలోని వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు, వైద్య విద్యార్థులు, బ్లడ్ బ్యాంక్ డాక్టర్లు డా.మహేష్, డా.సుధీర్ డా.మురళీకృష్ణ రక్త దానం చేశారు. ప్రిన్సిపాల్ శ్రీనివాసులు వారి స్టూడెంట్స్, మీడియా రిలేషన్ ఆఫీసర్ సత్య గౌడ్ డాక్టర్లు, టెక్నికల్ స్టాఫ్, నర్సింగ్ ఓటీ స్టాఫ్ పెద్ద సంఖ్యలో పాల్గొని 150 మంది రక్త దానం చేశారు. (ఈ సంవత్సరంలో ఈరోజు వరకు 11000 మంది రక్త దానం చేశారు.)దాతలను ఏఈ శాంతి సత్కరించారు. కార్యక్రమంలో పీజీ డాక్టర్లు టెక్నికల్ స్టాఫ్ మల్లికార్జున్, బిడుగు శేఖర్ నర్సింగ్ స్టాఫ్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



● బంజారాహిల్స్‌లోని గులాం అహ్మద్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసి సర్టిఫికెట్ అందుకుంటున్న ఎర్రగడ్డకు చెందిన ఎం.ఏ అఖిల్
ఎర్రగడ్డ, జూన్ 14(ఆంధ్రజ్యోతి)



● అంతర్జాతీయ రక్తదాన దినోత్సవాన్ని పునస్కరించుకొని రాజ్ భవన్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ స్టేట్ ఆధ్వర్యంలో రాజ్ భవన్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 12వ సారి రక్త దానం చేస్తున్న కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పీవీ రవి శేఖర్ రెడ్డి - పంజాగుట్ట, జూన్ 14(ఆంధ్రజ్యోతి)

అంతర్జాతీయ అవార్డుకు అమృతవల్లి ఎంపిక



రవీంద్రభారతి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కాకినాడ జిల్లా, పెద్దాపురం గ్రామానికి చెందిన ఏపీఎస్‌డీ అమృతవల్లి అంతర్జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారని మన సంస్కృతి సంస్థ సభ్యుడు డాక్టర్ అనిల్‌కుమార్ దివేది శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మన సంస్కృతి నిర్వహించిన రాష్ట్రస్థాయి తెలుగు ప్రతిభా పరీక్షల్లో అమృతవల్లి వరుసగా ఆరుసార్లు విజేతగా నిలిచిందన్నారు. సీబీఎస్‌సీ పదో తరగతి తెలుగు సబ్జెక్టులో వందకు 99మార్కులు సాధించిందన్నారు. మాతృభాషలో రాణిస్తున్న అమృతవల్లి ప్రతిభను మలేషియాకు చెందిన యునైటెడ్ హెరిటేజ్ ఆర్ట్ అండ్ కల్చరల్ సంస్థ గుర్తించినట్లు చెప్పారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో ప్రతియేటా వివిధ దేశాలకు చెందిన ప్రతిభావంతులను గుర్తించి అంతర్జాతీయ పురస్కారాలు అందజేస్తారని, ఈ ఏడాది పురస్కారాల్లో అమృతవల్లిని ఎంపిక చేశారని తెలిపారు. ఈ నెల 17న మలేషియాలో జరగనున్న అంతర్జాతీయ పురస్కార ప్రదానోత్సవంలో అమృతవల్లి అవార్డు అందుకోనున్నారని ప్రకటనలో పేర్కొన్నారు.

బల్దియాలో దొంగలు పడ్డారు!

- ఫ్యాన్లు, నల్లాలు, ఏసీ కాపర్ వైర్లు చోరీ
- పాత ఫర్నిచర్, ఏసీలు కూడా
- వరుసగా జరుగుతున్న దొంగతనాలు
- అలంకారప్రాయంగా సీసీ కెమెరాలు
- సెక్యూరిటీ నిఘా అంతంతే

హైదరాబాద్ సిటీ, జూన్ 14(ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కేంద్ర కార్యాలయంలో వరుస చోరీలు జరుగుతున్నాయి. గుర్తుతెలియని వ్యక్తులు కార్యాలయంలోని ఏసీల కాపర్ పైపులు, మరుగుదొడ్లలోని నల్లాలు, లైట్లు, కంప్యూటర్ల వద్ద స్పీకర్లు, కీబోర్డులు దొంగలించి అమ్ముకుంటున్నారు. కార్యాలయ ప్రాంగణంలో ఉంచిన పాత ఫర్నిచర్, ఏసీలూ చోరీకి గురైనట్టు ఓ అధికారి చెప్పారు. వాస్తవంగా పాత ఫర్నీచర్, ఇతర వస్తువులను వేలం వేసి అమ్మాల్సి ఉండగా.. సంబంధిత అధికారులు నెలల తరబడి పట్టించుకోకపోవడంతో దొంగల పాలయ్యాయి. కార్యాలయం చుట్టూ, ప్రతి అంతస్తులో సీసీ కెమెరాలు ఉన్నాయి. వీటిలో చాలా వరకు పని చేయడం లేదు. ఇప్పటికే పలుమార్లు చోరీలు జరిగినా.. ఒక్కరినీ గుర్తించలేదు. దొంగతనాలకు సంబంధించి అధికారులు రెండు, మూడు పర్యాయాలు పోలీసులకూ ఫిర్యాదు చేశారు. అయినా చోరీలు ఆగకపోగా.. క్రమేణా పెరుగుతున్నాయి. సీసీ కెమెరాలతోపాటు 24 గంటలూ కార్యాలయంలో సెక్యూరిటీ ఉంటుంది. అయినా చోరీలు జరుగుతుండడం గమనార్హం. ఉదయం 10నుంచి సాయంత్రం 5 గంటల వరకు సాధారణంగా కార్యాలయ పని వేళలు. అయినప్పటికీ.. కొందరు అధికారులు సమావేశాలు, ఇతర పనుల కోసం రాత్రి ఏడెనిమిది గంటల వరకు, ఒక్కోసారి అంతకంటే ఎక్కువ సమయం ఉంటారు. అధికారులు, ఉద్యోగులు వెళ్లిన అనంతరం విభాగాల వారీగా, ప్రధాన గేట్లకు ఎక్కడికక్కడ తాళాలు వేయాలి. భవనంలోకి వెళ్లేందుకు మేయర్, కమిషనర్ వైపున్న ద్వారాలను, ప్రధాన గేట్లూ అర్ధరాత్రి 11, 12 గంటల వరకు తెరిచే ఉంచుతున్నారు. ప్రధాన కార్యాలయం ఎదురుగా ఉన్న రోడ్డుపై ఓ వివాదానికి సంబంధించి కేసు నమోదు కాగా.. పోలీసులు జీహెచ్‌ఎంసీ ఐటీ విభాగం అధికారులను సీసీఫుటేజీ అడిగారు. సీసీ కెమెరాలు పనిచేయడం లేదని ఐటీ విభాగం చెప్పడంతో పోలీసులు తెల్లమొహం వేశారు. కెమెరాలు పనిచేయకుంటే మీ సంస్థలో జరిగే చోరీల బాధ్యులనూ ఎలా గుర్తిస్తామని ప్రశ్నించారు. రెండు, మూడేళ్లకోమారు కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తోన్న అధికారులు.. వాటి నిర్వహణకూ రూ.లక్షలు వెచ్చిస్తున్నారు. అయినా అవి సక్రమంగా పని చేయకపోవడం గమనార్హం.


కేంద్ర కార్యాలయ భవనంలో సీసీ కెమెరాలు

ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి


దేవరకొండ బస్తీలో విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు అందజేస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి

బంజారాహిల్స్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్టు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. బంజారాహిల్స్ రోడ్డు నంబరు-5 దేవరకొండ బస్తీలో బడిబాటలో భాగంగా శుక్రవారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులను కార్పొరేటర్ మన్నె కవితారెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు మౌలిక సదుపాయాల విషయంలో ప్రభుత్వం దృష్టి సారిస్తోందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. సోమాజిగూడ డివిజన్ ఎల్లారెడ్డిగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కార్పొరేటర్ వనం సంగీతాయాదవ్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వనం శ్రీనివాస్‌యాదవ్, గొంటి సాయినాథ్‌యాదవ్, మనోజ్‌యాదవ్, విక్రమ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


ఎల్లారెడ్డిగూడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ సంగీతాయాదవ్

'పుస్తకాల కొరత లేకుండా చూడాలి'

బేగంపేట: పాఠశాలలు ప్రారంభం కావడంతో విద్యార్థులకు పుస్తకాల కొరత లేకుండా చూడాలని అధికారులను కార్పొరేటర్ టి.మహేశ్వరి అన్నారు. శుక్రవారం బేగంపేట డివిజన్‌లోని పలు ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, బ్యాగులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు నాయకులు టి.శ్రీహరి, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థికి యూనిఫామ్ అందజేస్తున్న కార్పొరేటర్ మహేశ్వరి

జీహెచ్‌ఎంసీ అధికారులపై ఫిర్యాదు

బేగంపేట, జూన్ 14(ఆంధ్రజ్యోతి): నోటీసులు ఇవ్వకుండా.. ఇంట్లో ఉన్న వారిని బలవంతంగా ఖాళీ చేయించి, వస్తువులను తీసుకునే అవకాశం ఇవ్వకుండా ఇళ్లను కూల్చివేసిన జీహెచ్‌ఎంసీ బేగంపేట సర్కిల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని బాలాజీనగర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. బేగంపేటలోని మాతాజీనగర్ సమీపంలో సుమారు ఆరు సంవత్సరాల క్రితం ప్రైడ్ ఇండియా కంపెనీ వేసిన వెంచర్‌లో సుమారు 200లకు పైగా ప్లాట్లను కొనుగోలు చేశామని, రిజిస్ట్రేషన్లు ఉన్నాయిని, ఇంటి ట్యాక్స్‌లు చెల్లిస్తున్నామని, ఇటీవల కరెంటు మీటర్లు సైతం వచ్చాయన్నారు. ముందస్తుగా నోటీసులు ఇవ్వకుండా బలవంతంగా కూల్చి వేతలు చేసిన బేగంపేట సర్కిల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

'కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు ఇవ్వండి'

యూసుఫ్‌గూడ, జూన్ 14(ఆంధ్రజ్యోతి): పెళ్లిళ్లు జరిగి సంవత్సరం దాటినా ఇంకా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు ఇవ్వకుండా అధికారులు జాప్యం చేస్తున్నారని, ఇప్పటికైనా లబ్ధిదారులకు చెక్కులు అందిచాలని పీజేఆర్ ఎస్పీఆర్ హిల్స్ ఉమ్మడి బీస్తీల కమిటీ అధ్యక్షులు వేముల యాదయ్య, ఉపాధ్యక్షులు బి.చెన్నయ్య, వైస్ చైర్మన్ గోలుసుల ఎల్లయ్య, సభ్యులు జి.మగులయ్య, వెంకటేష్ కోరారు. శుక్రవారం ఎస్పీఆర్‌హిల్స్ పీజేఆర్ టెంపుల్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఖైరతాబాద్ మండల పరిధిలోని రహ్మత్‌నగర్, బోరబండ పరిధిలో దాదాపు 5 వందల మంది కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులు ఉన్నారని, సంవత్సరం దాటినా లబ్ధిదారులకు ఇంకా చెక్కులు అందలేదన్నారు.

అధికారులు చెక్కులు మంజురయ్యాయి ప్రజాప్రతినిధుల సమక్షంలో ఇస్తామంటూ కాలం గడుపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వాలు మారినా అధికారుల తీరు మారలేదన్నారు. జప్యం జరగకుండా చెక్కులు పంపిణీ చేయాలని వారుకోరారు.

ఇంటర్ పూర్తయ్యాక విద్యావకాశాలపై కెరీర్ ఫెయిర్


కెరీర్ ఫెయిర్‌లో సందేహాలు నివృత్తి చేసుకుంటున్న విద్యార్థులు

బంజారాహిల్స్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ తర్వాత వివిధ యూనివర్సిటీల్లోని కోర్సులతో పాటు ఉపాధి అవకాశాలపై, కోర్సుల వివరాలపై మాదాపూర్‌లోని మెరీడియన్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన కెరీర్ ఫెయిర్‌కు విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించింది. శుక్రవారం మెరీడియన్ స్కూల్‌లో కెరీర్ ఫెయిర్ పేరుతో దేశ, విదేశాలకు చెందిన యూనివర్సిటీల ప్రతినిధులతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కెరీర్ ఫెయిర్‌లో నగర వ్యాప్తంగా ఉన్న 15 పాఠశాలల నుంచి 10, 11, 12 తరగతుల విద్యార్థులు హాజరై వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. 75కు పైగా ప్రసిద్ధిగాంచిన యూనివర్సిటీలు ఈ కెరీర్ ఫెయిర్‌లో పాల్గొని విద్యార్థులకు ఇంటర్ తర్వాత కోర్సులు, విదేశీ యూనవర్సిటీల్లోని వసతులు, ఏ పరీక్ష రాస్తే ఏం చేయొచ్చు, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించినట్టు పాఠశాల ఛైర్‌పర్సన్ బుట్టా రేణుక తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ కెరీర్ ఫెయిర్‌లో 3 వేల మంది విద్యార్థులు పాల్గొన్నట్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మెరీడియన్ సీఈవో లలితానాయుడు, సీవోవో అమోఘ్, ప్రిన్సిపాల్ భవానీ, కో-ఆర్డినేటర్ వాసంతి పాల్గొన్నారు.

మెడికవర్ ఆస్పత్రిలో అరుదైన చికిత్స

● మహిళ కడుపులో 60 సెంటి మీటర్ల కణితి తొలగింపు


ఆపరేషన్ చేయించుకున్న మహిళతో వైద్య బృందం

అమీర్‌పేట, జూన్ 14(ఆంధ్రజ్యో తి): అమీర్‌పేట లీలానగర్‌లోని మెడికవర్ ఆస్పత్రిలో ఓ మహిళకు వైద్యుల బృందం అరుదైన చికిత్స చేశారు. తీవ్రమైన పొత్తి కడుపు నొప్పితో బాధపడు తూ ఆస్పత్రిలో చేరిన మహిళకు ప్యాంక్రియాటిక్ ట్యూమర్ శస్త్రచికిత్సతో కడుపులో ఉన్న 60 సెంటీ మీటర్ల కణతిని 8 గంటల్లోనే తొలగించి ఆపరేషన్ విజయవంతంగా చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను స్థానిక ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆస్పత్రి సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శ్రీమన్ నారాయణ యర్రారపు శస్త్ర చికిత్స వివరాలను వెల్లడించారు. నొప్పితో బాధపడుతూ వచ్చిన మహిళ (46)కు సిటీస్కాన్ చేసి ప్యాంక్రియాటిక్ ప్రాంతంలో సాలిడ్ సూడోపపిల్లరీ ఎపిథీలియల్ నియోప్లాజమ్ (స్పెన్) అనే అరుదైన ప్యాంక్రియాటిక్ ట్యూమర్ (కణతి) ఉన్నట్టు గుర్తించామని చెప్పారు. ఈ కణతి సంక్లిష్టత, అరుదైనది దృష్ట్యా విపుల్స్ ప్రక్రియ(ప్యాంక్రియాటికోడ్యూడెనెక్టమీ) చేయాల్సి వచ్చిందన్నారు. తమ వైద్య బృందం 8 గంటలు శ్రమించి ఆపరేషన్ విజయవంతంగా చేసిందన్నారు. కార్యక్రమంలో సెంటర్ డాక్టర్ రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అధిక డొనేషన్లు వసూలు చేస్తున్న ఇంజనీరింగ్ కాలేజీలపై చర్యలు తీసుకోండి


ఉన్నత విద్యామండలి చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఐఎస్‌యూ నేతలు

హైదరాబాద్ సిటీ, జూన్ 14(ఆంధ్రజ్యోతి): అధిక డొనేషన్లు వసూలు చేస్తున్న ఇంజనీరింగ్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని ఇండియన్ స్టూడెంట్స్ యూనియన్ (ఐఎస్‌యూ) డిమాండ్ చేసింది. ఐఎస్‌యూ నేతలు శుక్రవారం ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఐఎస్‌యూ జాతీయ అధ్యక్షుడు పాపని నాగరాజు మాట్లాడుతూ.. అటానమస్ హోదా తెచ్చుకున్న ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు మేనేజ్‌మెంట్ కోటా సీట్లకు రూ. 2లక్షలు మొదలుకొని రూ. 26లక్షల దాకా డొనేషన్ల కింద దోచుకుంటున్నాయన్నారు. మేనేజ్‌మెంట్ కోటా భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వకుండానే కాలేజీల యాజమాన్యాలు సీట్లను భర్తీ చేసుకుంటున్నాయని ఆరోపించారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాల అడ్మిషన్లపై పూర్తిస్థాయిలో నిఘా ఏర్పాటు చేయాలని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రొఫెసర్ లింబాద్రి సానుకూలంగా స్పందించారని, మేనేజ్మెంట్ కోటా సీట్లను కూడా ఈ ఏడాది కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేసేందుకు ప్రయత్నం చేస్తామన్నారని నాగరాజు తెలిపారు. ఉన్నత విద్యామండలి చైర్మన్‌ను కలిసిన వారిలో ఐఎస్‌యూ రాష్ట్ర నాయకులు పి.వెంకటేష్ గౌడ్, ముత్యాల సతీష్ కుమార్ తదితరులున్నారు.

ప్రైవేట్ పాఠశాల పేరుతో ఉన్న పుస్తకాలను అమ్మొద్దు



యూసుఫ్‌గూడ శ్రీచైతన్య స్కూల్ స్టేషనరీ గదిని సీజ్ చేస్తున్న అధికారులు

యూసుఫ్‌గూడ, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉత్తర్వులను లెక్క చేయకుండా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు తమ సంస్థ పేరుతో పాఠ్యపుస్తకాలు ముద్రించి అమ్ముతున్నారని యూసుఫ్‌గూడ శ్రీచైతన్య స్కూల్ ఎదుట ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ (ఏఐవైఎఫ్) ధర్నా నిర్వహించారు. పాఠశాలపై చర్యలు తీసుకోవడంతో పాటు సీజ్ చేయాలని నినాదాలు చేశారు. విషయం తెలిసిన అధికారులు పాఠశాలకు చేరుకుని పాఠశాల స్టేషనరీని పరిశీలించి ఆ గదిని సీజ్ చేశారు.


ఖైరతాబాద్, ముషీరాబాద్ జోన్‌లో వాడవచ్చు

జీవో 60 ప్రకారం వేతనాలివ్వాలి

హైదరాబాద్ సిటీ, జూన్ 14(ఆంధ్రజ్యోతి): బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు అథారిటీ (బీపీపీఏ) పరిధిలో పనిచేస్తున్న హౌస్ కీపింగ్ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలివ్వాలని డిమాండ్ చేస్తూ.. సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు శుక్రవారం బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం బీపీపీ ఓఎస్డీ చంద్రారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నగర అధ్యక్షుడు కుమారస్వామి మాట్లాడుతూ... కార్మికులకు కనీస వేతనాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పలు ప్రభుత్వ శాఖల్లో అమలు చేస్తున్నట్లుగానే బీపీపీఏ అమలు చేయాలని రెండేళ్లుగా కార్మికులు కోరుతున్నా పట్టించుకోవడం లేదని తెలిపారు. వెంటనే వేతనాలు పెంచేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి సుమిత్ర, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, యూనియన్ నాయకులు ఊర్మిళ, స్వప్న, శివ, తాహేర బేగం, అనిత పాల్గొన్నారు.

రైల్వే పోలీసులు అప్రమత్తం

● లక్షలాది విలువైన చోరీ సొత్తుస్వాధీనం


హైదరాబాద్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ రైల్వే (ఆర్పీఎఫ్) పోలీసులు మే నెలలోనే పలు కేసుల్లో నిందితులను అరెస్ట్ చేసి లక్షలాది రూపాయల విలువైన సొత్తును స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పంచామని దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. ప్రధానంగా 'ఆపరేషన్ యాత్రిసురక్ష' ద్వారా 53 కేసులను నమోదు చేసి 37మంది నేరస్థులను అరెస్ట్ చేశామని, వారి నుంచి రూ.29.58లక్షల విలువైనసొత్తును స్వాధీనం చేసుకున్నట్టు పేర్కొన్నారు. అలాగే 'ఆపరేషన్ అమానత్' కార్యక్రమం ద్వారా 243 మంది ప్రయాణికులు పోగొట్టుకున్న దాదాపు రూ.57లక్షల విలువైన సామగ్రిని స్వాధీనం చేసుకుని యజమానులకు అప్పగించినట్టు తెలియజేశారు. ఇక ఆపరేషన్ నార్కోస్ ద్వారా 8 మందిని అరెస్టు చేసి దాదాపు రూ.38 లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు. ఆపరేషన్ నాన్ హే ఫారిస్తే కింద వివిధ కారణాలతో ఇంటి నుంచి తప్పిపోయిన/పారిపోయిన 133 మంది (102 బాలురు, 31మంది బాలికలు) పిల్లలను గుర్తించి వారి తల్లి తండ్రులకు అప్పగించినట్టు తెలిపారు. మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా - ఆపరేషన్ ఆహ్ట్ కింద 18మంది మానవ అక్రమరవాణాదారుల బారి నుంచి58 మందిని (52 మంది బాలురు, మరో ఆరుగురు బాలికలు) రక్షించినట్టు తెలిపారు. దీంతోపాటు 'ఆపరేషన్ సటార్క్' 21 కేసులు నమోదు చేసి 11మంది నిందితులను అరెస్టు చేసి వారి నుంచి రైళ్లలో అక్రమంగా రవా ణా చేస్తున్న రూ.3,94,092/- విలువైన మద్యాన్ని సీజ్ చేసినట్టు తెలిపారు. ఆపరేషన్ ఉపలబ్ధ్ కింద రూ.2,30,779 విలువైన 129 లైవ్ రైల్వే టికెట్లను స్వాధీనం చేసుకుని 27 మంది దళారులను అరెస్టు చేసి 27కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. సీసీటీవీ సాంకేతికతను ఉపయోగించి నలుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.1.40 లక్షల విలువైన దొంగసొత్తును స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఆపరేషనల్ రైల్ సురక్ష కింద 41 కేసులను నమోదు చేసి రూ. 1.62లక్షల దొంగసొత్తును స్వాధీనం చేసుకున్నట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు.


● ఢిల్లీలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రిగా జి.కిషన్‌రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బండి బాధ్యతలు తీసుకున్న అనంతరం వారిని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ ప్రభాకర్, బీజేపీ సెంట్రల్‌జోన్ అధ్యక్షుడు గౌతంరావు తదితరులు
- బంజారాహిల్స్, జూన్ 14(ఆంధ్రజ్యోతి)

విద్యుత్ స్తంభాల ఏర్పాటు

యూసుఫ్‌గూడ, జూన్ 14(ఆంధ్రజ్యోతి): తమ బస్తీలో విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరుకున్నాయని రహ్మత్‌నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్ ఇందిరానగర్ ఫేజ్-2 హనుమాన్ స్టోన్ కట్టర్స్ సంఘం అధ్యక్షుడు వేముల యాదయ్య, ఉపాధ్యక్షుడు బి.చెన్నయ్య గురువారం కార్పొరేటర్ సీఎన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్పొరేటర్ స్పందించి శుక్రవారం విద్యుత్తు శాఖ అధికారులతో మాట్లాడి బస్తీలో పలు విద్యుత్ స్తంభాలకు మరమ్మతులు, కొన్ని చోట్ల నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయించారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

రూ.కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జా!


మాట్లాడుతున్న తెలంగాణ వనరుల పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్యామ్ సుందర్ గౌడ్

పంజాగుట్ట, జూన్ 14(ఆంధ్రజ్యోతి): సరూర్ నగర్ మండలం బహదూర్ గూడ గ్రామ పరిధిలో నకిలీ పత్రాలు సృష్టించి రూ. కోట్లు విలువ చేసే పది ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని, ఈ విషయమై సంబంధిత విభాగాల అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తెలంగాణ వనరుల పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు జి.శ్యామ్‌సుందర్‌గౌడ్ ఆరోపించారు. ప్రస్తుతం ఆ భూమిలో భవన నిర్మాణాలు జరుగుతున్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి భూమిని స్వాధీనం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీ ప్రధాన కార్యదర్శి హరిత్ రూడ, ఉపాధ్యక్షుడు జిట్టా అయిల్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు.

బహదూర్‌గూడ గ్రామం సర్వే నెంబర్ 49/13లో మొత్తం నాకా సర్కార్ కంచె 58 ఎకరాల 20 గుంటల భూమి ఉందన్నారు. బీఎస్ఎన్ఎల్‌కు 1.20 ఎకరాలు కేటాయించగా, 1968లో సిరీస్ కంపెనీకి 14.31 ఎకరాల భూమిని ప్రభుత్వం విక్రయించిందని, ఎల్బీనగర్ గ్రామానికి, పాఠశాలకు, గుడికి, పోలీస్ స్టేషన్‌కు సుమారు 32.15 ఎకరాల భూమిని కేటాయించిందన్నారు. నకిలీ పత్రాలు సృష్టించి రూ. వెయ్యి కోట్లు విలువ చేసే మిగిలిన పది ఎకరాల భూమిని పలు సంస్థలు కబ్జా చేశాయని ఆరోపించారు. ప్రస్తుతం ఆ భూమిలో బహుళ అంతస్తుల భవన నిర్మాణాలు జరుగుతున్నాయని, భూ కబ్జాపై 2017లోనే సరూర్ నగర్ తహసీల్దార్, కలెక్టర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్, ఇన్‌స్పెక్టర్ జనరల్, తదితరులకు ఫిర్యాదు చేశామన్నారు. అధికారులు స్పందించక పోవడంతో గత సంవత్సరం ఫిబ్రవరిలో లోకాయుక్తలో కూడా ఫిర్యాదు చేశామన్నారు. అయినా స్పందన లేదని, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో పిల్ వేయగా... ప్రస్తుతం విచారణ జరుగుతోందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూమిలో జరుగుతున్న భారీ భవనంలో ప్లాట్స్ కొనుగోలు చేసి ఎవరూ మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ హయాంలో ప్రీ లాంచింగ్ ఆఫర్ ప్రకటించారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కబ్జా అయిన భూమిని స్వాధీనం చేసుకోవాలని, సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని, భవన నిర్మాణ పనులు నిలిపి వేయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కమిటీ నాయకులు మారోజు రామాచారి, భూషన్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.



ఖాకీ చొక్కాల పంపిణీలో ఏసీపీ శంకర్‌రాజు, సీఐ వెంకట్‌రాములు, ఎస్సైలు సతీష్,బసు తదితరులు

ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ

రెజిమెంటల్‌బజార్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఆటో డ్రైవర్లు విధిగా ఖాకీ చొక్కా ధరించి ఆటోలు నడపాలని టీటీఐ బేగంపేట ఏసీపీ శంకర్‌రాజు అన్నారు. శుక్రవారం సికింద్రాబాద్ అమృతవాణి నిలయంలో ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. ఖాకీ చొక్కా ధరించకుండా ఆటోలు నడిపితే నిబంధనల ప్రకారం జరిమానా విధిస్తామన్నారు. కార్యక్రమంలో గోపాలపురం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రాములు, ఎస్సైలు సతీష్, బసు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

పద్మారావునగర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధిలోని చాచానెహ్రూనగర్ కమ్యూనిటీ హాలులో శుక్రవారం సంఘసేవకులు, పాత్రికేయులు శాంతారామ్,లతా దంపతులు,ప్లాన్ ఇండియా సంస్థ సహకారంతో ఎంఆర్‌పీఎస్ జాతీయ మాజీ కార్యదర్శి దివంగత కె.రాజెల్లయ్య జ్ఞాపకార్థం పేద విద్యార్థులకు పుస్తకాలను అందజేసారు.కార్యక్రమానికి సికిందరాబాద్ పార్లమెంట్ కన్వీనర్ టి.రాజశేఖరరెడ్డి, బీజెపి ఎస్సీ మోర్చా కార్యదర్శి స్పందన,వై.శ్రీనివాస్, డి.సుదర్శన్‌బాబు, వై.సురేశ్, ఈశ్వర్ బాబు, కె.కృష్ణ, మహేందర్,పద్మలు పాల్గొన్నారు.



చిన్నారులతో కార్పొరేటర్ కుర్మ హేమలత,అధ్యాపకులు

ప్రభుత్వ పాఠశాలలో అక్షరాభ్యాసం

పద్మారావునగర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): బన్సీలాల్‌పేట్ డివిజన్ కృష్ణానగర్‌లోని మేకలమండి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం కొత్తగా ప్రవేశం పొందిన ఎల్‌కేజి విద్యార్థులకు డివిజన్ కార్పొరేటర్ కుర్మహేమలత అక్షరాలను దిద్దించారు. అధ్యాపకులు మేరి, లక్ష్మి శ్రీదేవి, పరషురామ్, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీపతి, కమల్‌కుమార్, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

సీసీ నగర్‌లో బడిబాట

పద్మారావునగర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): అధిక ఫీజులను వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలకు బదులుగా ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని ప్రజలను కోరుతూ, బన్సీలాల్‌పేట్ సీసీ నగర్‌లో శుక్రవారం గుండా ఈశ్వరయ్య మెమోరియల్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల అధ్యాపకులు, ప్లాన్ ఇండియా సంస్థ సంయుక్తంగా బడిబాట ర్యాలీ నిర్వహించారు. పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం వంటి అనేక రకాల సౌకర్యాలను ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు.

అడ్డగుట్టలో..

యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం అడ్డగుట్ట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో బడిబాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అడ్డగుట్ట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సాయిశంకర్, స్కూలు ప్రిన్సిపల్ అనురాధ, సంస్థ ప్రతినిధులు మమత, సుష్మ, ఆశా వర్కర్లు, టీచర్లు, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం సీనియర్ నర్సులు పాల్గొన్నారు.

రాంగోపాల్‌పేట్‌లో..

పాఠశాలలు ప్రారంభమయిన సందర్భంగా నూతనంగా ప్రాథమిక పాఠశాలలో చేరిన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న ఓల్డ్ నల్లగుట్ట ప్రాథమిక పాఠశాల (డిజిటల్ స్కూల్) ప్రధానోపాధ్యాయులు చిన్నాబత్తినిశౌరి. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో బ్రాహ్మణ పరిషత్‌కు అధిక నిధులు కేటాయించాలి

● **అన్నావజ్ఝుల సూర్యప్రకాష్**

తార్నాక, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో బ్రాహ్మణ పరిషత్‌కు అధికంగా నిధులు కేటాయించి బ్రాహ్మణపరిషత్ అభివృద్ధికి తోడ్పాటునందించాలని తెలంగాణ బ్రాహ్మణ వృత్తి, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అన్నావజ్ఝుల సూర్యప్రకాష్ అన్నారు. ఈమేరకు శుక్రవారం తార్నాకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కార్పొరేషన్‌లకు చైర్మన్‌లను ప్రకటించి బ్రాహ్మణ పరిషత్‌కు మాత్రం చైర్మన్‌ను కేటాయించలేదని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బ్రాహ్మణపరిషత్‌కు చైర్మన్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు బకాయి పడ్డ నిధులను విడుదల చేయడంతోపాటు, వచ్చే బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని, లేనిపక్షంలో బ్రాహ్మణుల ఆగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం గురికావల్సి వస్తుందని హెచ్చరించారు.

కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో నార్కొటిక్ జీఆర్‌పీ, ఆర్పీఎఫ్ పోలీసుల తనిఖీలు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో నార్కొటిక్ ఎస్సై సామ్యానాయక్, జీఆర్‌పీ ఎస్సై రమేష్, ఆర్పీఎఫ్ ఎస్సై బీటీ రెడ్డితో పాటు ఆర్పీఎఫ్, జీఆర్‌పీ కానిస్టేబుళ్లు విస్తృతంగా తనిఖీలు చేశారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాం నెంబరు 8లోకి వచ్చిన కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఆర్పీఎఫ్, జీఆర్‌పీ, నార్కొటిక్ పోలీసులు బృందాలుగా విడిపోయి ప్రయాణికులను, రైలు బోగీలో ఉన్న లగేజీలను తనిఖీ చేశారు. సికింద్రాబాద్ డివిజన్ సెక్యూరిటీ కమిషనర్ దెబ్మతి బెనర్జీ, సికింద్రాబాద్ రైల్వే ఎస్పీ సలీమా, డీఎస్పీ జావేద్‌ల ఆదేశాల మేరకు తనిఖీలు చేశామని రైల్వే పోలీసులు చెప్పారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి



సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): రైలు పట్టాలపై పడి ఉన్న మృతదేహాన్ని సికింద్రాబాద్ రైల్వే పోలీసులు పోస్టుమార్టం కొరకు గాంధీ మార్చురీకి తరలించారు. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం ఘట్‌కేసర్ - చర్లపల్లి రైల్వే స్టేషన్ మధ్యలో గుర్తుతెలియని 30ఏళ్ల వ్యక్తి రైలు పట్టాల వద్ద చనిపోయి ఉండగా సమాచారం అందుకున్న సికింద్రాబాద్ రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఆచూకీ తెలిస్తే వెంటనే 8712658581 నెంబరుకు సమాచారం ఇవ్వాలని కోరారు. కేసు నమోదుచేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మైనార్టీల అభివృద్ధికి అండగా ఉంటా : శ్రీగణేష్

బోయినపల్లి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ మైనారిటీలకు ఎల్లవేళలా అండగా ఉంటానని, మైనారిటీల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పేర్కొన్నారు. కంటోన్మెంట్ ఉపఎన్నికలో గెలుపొందిన ఎమ్మెల్యే శ్రీగణేష్ శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ ఆధ్వర్యంలో బోయినపల్లిలోని పెన్షన్ లైన్‌లో జరిగిన కార్యక్రమంలో మైనారిటీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జంపనప్రతాప్, స్థానిక మైనార్టీ సభ్యులతో కలిసి నూతనంగా కంటోన్మెంట్ నియోజకవర్గానికి ఎన్నికైన శ్రీగణేష్‌ను ఘనంగా సత్కరించి అభినందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ రాజకీయాల్లో మైనారిటీలకు గుర్తింపు తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. కార్యక్రమంలో ముప్పిడి మధుకర్, ప్రభుగుప్తా, సిరాజ్, షకీబ్ తదితరులు పాల్గొన్నారు.



బోయినపల్లి పెన్షన్ లైన్‌లో ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను సత్కరిస్తున్న జంపన ప్రతాప్‌తో ముస్లిం మైనార్టీలు

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం, నిర్వహణకు కృషి

సికింద్రాబాద్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం, నిర్వహణపై శాసనసభ్యుడు ఎన్.శ్రీగణేష్ దృష్టి సారించారు. కంటోన్మెంట్ 2వ వార్డులోని రసూల్‌పురా సిల్వర్ కంపెనీ, నారాయణ జోపిడి సంఘం ప్రాంతాల్లోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను, నిర్మాణ పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు.

ఈపాటికే నిర్మాణం పూర్తయిన ఇళ్ల సముదాయంలో సదుపాయాలు మెరుగుపరచడానికి కృషిచేస్తానని స్థానికులకు హామీ ఇచ్చారు. శ్యాంసన్‌రాజ్, బద్రియాదవ్, నయీం, మల్లేష్, యాదగిరి, సంతోష్‌యాదవ్, రమేష్, నగేష్, రాజు, ప్రభాకర్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం రసూల్‌పురా పోలీస్ లైన్స్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శ్రీగణేష్ సందర్శించారు.

బల్దియాలో దొంగలు పడ్డారు..!

- ఫ్యాన్లు, నల్లాలు, ఏసీ కాపర్ వైర్లు చోరీ
- పాత ఫర్నీచర్, ఏసీలు కూడా
- వరుసగా జరుగుతోన్న దొంగతనాలు
- అలంకారప్రాయంగా సీసీ కెమెరాలు
- సెక్యూరిటీ నిఘా అంతంతే
- పోలీసులకూ అధికారుల ఫిర్యాదు

హైదరాబాద్ సిటీ, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కేంద్ర కార్యాలయంలో వరుస చోరీలు జరుగుతున్నాయి. గుర్తుతెలియని వ్యక్తులు కార్యాలయంలోని ఏసీల కాపర్ పైపులు, మరుగుదొడ్లలోని నల్లాలు, లైట్లు, కంప్యూటర్ల వద్ద స్పీకర్లు, కీబోర్డులు దొంగలించి అమ్ముకుంటున్నారు. కార్యాలయ ప్రాంగణంలో ఉంచిన పాత ఫర్నిచర్, ఏసీలూ చోరీకి గురైనట్టు ఓ అధికారి చెప్పారు. వాస్తవంగా పాత ఫర్నీచర్, ఇతర వస్తువులను వేలం వేసి అమ్మాల్సి ఉండగా.. సంబంధిత అధికారులు నెలల తరబడి పట్టించుకోకపోవడంతో దొంగలపాలయ్యాయి. కార్యాలయం చుట్టూ, ప్రతి అంతస్తులో సీసీ కెమెరాలు ఉన్నాయి. వీటిలో చాలావరకు పనిచేయడంలేదు. ఇప్పటికే పలుమార్లు చోరీలు జరిగినా.. ఒక్కరినీ గుర్తించలేదు. దొంగతనాలకు సంబంధించి అధికారులు రెండు, మూడు పర్యాయాలు పోలీసులకూ ఫిర్యాదు చేశారు. అయినా చోరీలు ఆగకపోగా.. క్రమేణా పెరుగుతున్నాయి. సీసీ కెమెరాలతోపాటు 24గంటలూ కార్యాలయంలో సెక్యూరిటీ ఉంటుంది. అయినా చోరీలు జరుగుతుండడం గమనార్హం. రెండు, మూడేళ్లకోమారు కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తోన్న అధికారులు.. వాటి నిర్వహణకూ రూ.లక్షలు వెచ్చిస్తున్నారు. అయినా అవి సక్రమంగా పనిచేయకపోవడం గమనార్హం.



కేంద్ర కార్యాలయ భవనంలో సీసీ కెమెరాలు



రక్తదానం చేసిన డాక్టర్ వెంకటి, వైద్యులు, సిబ్బంది

రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలి

● **డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ వెంకటి**

హైదరాబాద్ సిటీ, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన వారికి రక్తదానం చేసి వారి ప్రాణాలను కాపాడాలని హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటీ కోరారు. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయంలో శుక్రవారం రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది దానం చేసిన రక్తాన్ని ఐపీఎం సిబ్బంది సేకరించారు.

తెలంగాణ అభివృద్ధికి ఇతోధిక సాయం చేయండి

● **కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు బీజేపీ నేత సుభాష్ వినతి**

హైదరాబాద్, జూన్14 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ అభివృద్ధికి ఇతోధికంగా సాయం చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌ను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.వి.సుభాష్ కోరారు. బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు గణనీయంగా పెంచాలని విజ్ఞప్తిచేశారు. శుక్రవారం ఢిల్లీలోని ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన సుభాష్, ఈమేరకు వినతిపత్రం అందజేశారు. కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని సుభాష్ ఒక ప్రకటనలో తెలిపారు.



నిర్మలా సీతారామన్‌తో సుభాష్



కంటోన్మెంట్ బోర్డు సీఈవో మధుకర్ నాయక్‌ను కలిసిన కంటోన్మెంట్ 6వ వార్డు బీజేపీ నాయకుడు బానుక మల్లికార్జున్

కంటోన్మెంట్ సమస్యలు పరిష్కరించండి

బోయినపల్లి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ పాలకమండలి బోర్డు రద్దయిన నాటి నుంచి కంటోన్మెంట్ ప్రాంతంలో పాలన కుంటుపడిందని, ఈ ప్రాంత ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, వెంటనే సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలని కంటోన్మెంట్ బీజేపీ నాయకుడు బానుక మల్లికార్జున్ శుక్రవారం కంటోన్మెంట్ బోర్డు సీఈవో మధుకర్ నాయక్‌ను కలిసి సమస్యలపైన చర్చించారు. ఈ నేపథ్యంలో మంచినీటి సరఫరా, డ్రైనేజీ సమస్యలతోపాటు పలు సమస్యలపైన సీఈవో మధుకర్‌నాయక్ దృష్టికి తీసుకెళ్ళి చర్చించారు.నీటి సరఫరాపై తక్షణం చర్యలు చేపట్టకపోతే కంటోన్మెంట్ వాసులతోటి మహాధర్నా నిర్వహించడానికి వెనుకాడబోమని తెలియజేయడం జరిగిందన్నారు. బాణాల శ్రీనివాస్‌రెడ్డి, బాబూరావు, నాగరాజు, కృష్ణమూర్తి, బానుక శ్రవణ్ పాల్గొన్నారు.

తిరుమలగిరి చెరువును పరిశీలించిన బ్రిగేడియర్ సోమశంకర్

తిరుమలగిరి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): తిరుమలగిరి చెరువును అందంగా ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతున్నామని తెలంగాణ, ఆంధ్రా సబ్ ఏరియా బ్రిగేడియర్ సోమశంకర్ అన్నారు. శుక్రవారం కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్‌నాయక్, బోర్డు అధికారులతో కలిసి చెరువు వద్ద జరుగుతున్న పనులు పరిశీలించారు. మురికి నీరు చెరువులోకి వెళ్ళకుండా డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. చెరువు చుట్టూరా బ్యూటిఫికేషన్ చేసి పౌరులకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. చీఫ్ టౌన్ ప్లానర్ ఉమాశంకర్, ఇంజనీర్ దినేష్ ఉన్నారు.



చెరువు పనులు పరిశీలిస్తున్న బ్రిగేడియర్ సోమశంకర్

బోనాల ఉత్సవాలకు రూ.25 కోట్లు కేటాయించండి

● **మంత్రి పొన్నం ప్రభాకర్‌కు లష్కర్ జిల్లా సాధన సమితి విజ్ఞప్తి**

హైదరాబాద్ సిటీ, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించే ఆషాఢ బోనాల ఉత్సవాల నిర్వహణకు రూ.25కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించాలని లష్కర్ జిల్లా సాధన సమితి హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి చేసింది. శుక్రవారం మంత్రిని కలిసి సమితి అధ్యక్షుడు పవన్‌కుమార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బాలరాజు యాదవ్ తదితరులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పవన్‌కుమార్ మాట్లాడుతూ.. సికింద్రాబాద్‌లో ప్రతియేటా బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకుంటామని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని, అవసరమైన నిధులు కేటాయించాలని మంత్రిని కోరినట్టు తెలిపారు. తమ విజ్ఞప్తిపై మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు.



ఆషాఢ బోనాల ఉత్సవాల నిర్వహణకు రూ.25కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరుతున్న లష్కర్ జిల్లా సాధన సమితి

ప్రభుత్వం వైభవంగా జరపాలి

రాంగోపాల్‌పేట్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): జూలై 21, 22న జరగనున్న లష్కర్ బోనాల జాతరను ప్రభుత్వం వైభవంగా జరపాలని దక్కన్ మానవ సేవాసమితి కోరింది. శుక్రవారం జనరల్ బజార్‌లోని దక్కన్ మానవ సేవాసమితి కార్యాలయంలో కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశంలో ప్రఖ్యాత సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి దేవస్థానంతోపాటు ఇతర ప్రాంతాలలో జరిగే జాతరపై పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జంటనగరాలలోని అన్ని దేవాలయాలకు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం తరఫున అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని పత్రికాముఖంగా కోరారు. అనంతరం నూతన వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొంకా రఘుమోహన్ రావును ఎన్నుకున్నారు. సీ.కే.నర్సింగరావు, డి.దయానంద్, కమాల్ కుమార్, రమేష్, విశాల్, గిరి, వసుంధర, మోహన్, కాటారం నర్సింగరావు, శ్రవణ్ కుమార్, సత్యనారాయణ వర్మ, ఎ.రాజ్‌కుమార్, హరిబాబు, శ్రీనివాస్, గున్నాల రవికాంత్ పాల్గొన్నారు.



దక్కన్ మానవ సేవా సమితి సమావేశంలోసభ్యులు

రైల్వే పోలీసుల అప్రమత్తం

● **లక్షలాది విలువైన చోరీ సొత్తుస్వాధీనం**

హైదరాబాద్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ రైల్వే (ఆర్పీఎఫ్) పోలీసులు మే నెలలోనే పలు కేసుల్లో నిందితులను అరెస్ట్ చేసి లక్షలాది రూపాయల విలువైన సొత్తును స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పగించామని దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. ప్రధానంగా 'ఆపరేషన్ యాత్రిసురక్ష' ద్వారా 53 కేసులను నమోదు చేసి 37మంది నేరస్థులను అరెస్ట్ చేశామని, వారి నుంచి రూ.29.58లక్షల విలువైనసొత్తును స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే 'ఆపరేషన్ అమానత్' కార్యక్రమం ద్వారా 243 మంది ప్రయాణికులు పోగొట్టుకున్న దాదాపు రూ.57లక్షల విలువైన సామగ్రిని స్వాధీనం చేసుకుని యజమానులకు అప్పగించినట్లు తెలియజేశారు.

ఇక ఆపరేషన్ నార్కోస్ ద్వారా 8 మందిని అరెస్టు చేసి దాదాపు రూ.38లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. అలాగే ఆపరేషన్ నాన్ హే ఫారిస్టే కింద వివిధ కారణాలతో ఇంటి నుంచి తప్పిపోయిన/పారిపోయిన 133మంది (102 బాలురు, 31మంది బాలికలు) పిల్లలను గుర్తించి వారి తల్లి తండ్రులకు అప్పగించినట్లు తెలిపారు. మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ఆపరేషన్ ఆహ్ట్ కింద 18 మంది మానవ అక్రమరవాణాదారుల బారి నుంచి 58 మందిని (52 మంది బాలురు, మరో 6గురు బాలికలు) రక్షించినట్లు తెలిపారు. దీంతోపాటు 'ఆపరేషన్ సటార్క్' 21 కేసులు నమోదు చేసి 11మంది నిందితులను అరెస్టు చేసి వారి నుంచి రైళ్లలో అక్రమంగా రవాణా చేస్తున్న రూ.3,94,092/-విలువైన మద్యాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. ఆపరేషన్ ఉపలబ్ధ్ కింద రూ.2,30,779 విలువైన 129 లైవ్ రైల్వే టికెట్లను స్వాధీనం చేసుకుని 27మంది దళారులను అరెస్టు చేసి, 27 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. సీసీటీవీ సాంకేతికతను ఉపయోగించి నలుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.1.40 లక్షల విలువైన దొంగసొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆపరేషనల్ రైల్ సురక్ష కింద 41 కేసులను నమోదు చేసి రూ.1.62లక్షల దొంగసొత్తును స్వాధీనం చేసుకున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు.

అంతర్జాతీయ అవార్డుకు అమృతవల్లి

రవీంద్రభారతి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కాకినాడ జిల్లా, పెద్దాపురం గ్రామానికి చెందిన ఏవీఎస్‌డీ అమృతవల్లి అంతర్జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారని మన సంస్కృతి సంస్థ సభ్యుడు డాక్టర్ అనిల్‌కుమార్ దివేది శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మన సంస్కృతి నిర్వహించిన రాష్ట్రస్థాయి తెలుగు ప్రతిభా పరీక్షల్లో అమృతవల్లి వరుసగా ఆరుసార్లు విజేతగా నిలిచిందన్నారు. సీబీఎస్‌సీ పదో తరగతి తెలుగు సబ్జెక్టులో వందకు 99 మార్కులు సాధించిందన్నారు. మాతృభాషలో రాణిస్తున్న అమృతవల్లి ప్రతిభను మలేషియాకు చెందిన యునైటెడ్ హెరిటేజ్ ఆర్ట్ అండ్ కల్చరల్ సంస్థ గుర్తించినట్లు చెప్పారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో ప్రతియేటా వివిధ దేశాలకు చెందిన ప్రతిభావంతులను గుర్తించి అంతర్జాతీయ పురస్కారాలు అందజేస్తారని, ఈ ఏడాది పురస్కారాల్లో అమృతవల్లిని ఎంపిక చేశారని తెలిపారు. ఈనెల 17న మలేషియాలో జరగనున్న అంతర్జాతీయ పురస్కార ప్రదానోత్సవంలో అమృతవల్లి అవార్డు అందుకోనున్నారని ప్రకటనలో పేర్కొన్నారు.



అమృతవల్లి

ఆనంద్‌రావుకు న్యాయం చేయాలి

● **గిరిజన శక్తి రాష్ట్ర నాయకులు**

తార్నాక, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): హైద్రాబాద్‌లోని ఐపీఎం నారాయణగూడలో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆనంద్‌రావుకు జాయింట్ ఫుడ్ కంట్రోలర్‌గా పదోన్నతిని కల్పించాలని కోరుతూ గిరిజనశక్తి రాష్ట్ర నాయకులు శుక్రవారం మంత్రి దామోదర రాజనర్సింహ్మను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా గిరిజనశక్తి రాష్ట్ర అధ్యక్షుడు శరత్‌నాయక్ మాట్లాడుతూ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆనంద్‌రావుకు అన్ని అర్హతలు ఉన్నా పదోన్నతి కల్పించడంలేదన్నారు. ఇదే విషయాన్ని మంత్రి దామోదర రాజనర్సింహ్మ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, దానికి సానుకూలంగా స్పందించిన ఆయన ఉన్నతాధికారులతో విచారణ జరిపించి తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజనశక్తి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్బునాయక్, చీఫ్ కోఆర్డినేటర్ రమేష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారుణ శిబిరాలను నిర్వహించాలి

● **బ్యాంకులు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలి**

● **కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

హైదరాబాద్ సిటీ, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): విద్యారుణ శిబిరాలు నిర్వహించి నిరుపేద తల్లిదండ్రులకు తక్షణమే సాయం అందించాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బ్యాంకర్లను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం డీసీసీ, డీఎల్ఆర్‌సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకులవారీగా రుణ లక్ష్యాలు, సాధింపులపై కలెక్టర్ సమీక్షించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో విద్యారుణాలు రూ.1203.84 కోట్లు లక్ష్యంగా ఉండగా.. ఇప్పటివరకు కేవలం రూ.131.95కోట్లు (10.96శాతం) మాత్రమే అందించడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. బ్యాంకులు తక్షణమే ప్రత్యేక శిబిరాలు నిర్వహించి నిరుపేదలకు విద్యా రుణాలు అందించి ఆదుకోవాలన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి జిల్లా వార్షిక క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ.55,908.22 కోట్లు కాగా.. రూ.37,185.65కోట్లు సాధించడం జరిగిందని, బ్యాంకులు నెలవారీగా టార్గెట్ నిర్దేశించుకుని అర్హులకు రుణాలను అందించాలని సూచించారు. స్వానిధి ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సకాలంలో రుణాలు అందించాలని సూచించారు. సమావేశంలో ఆర్‌బీఐ ఏజీఎం ఆర్.గోమతి, నాబార్డ్ డీడీఎం హర్ష రఘురాం, ఎల్‌డీఎం జీఎం సుబ్రహ్మణ్యం, వివిధ శాఖల అధికారులు, జిల్లా పరిశ్రమ కేంద్రం జనరల్ మేనేజర్లు, బ్యాంకర్లు పాల్గొన్నారు.



లాలాపేట్‌లోని వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు

వరద ముంపు ప్రాంతాల్లో వెంటనే ముందస్తు చర్యలు చేపట్టాలి

● **బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి**

తార్నాక, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకుని వరద ముంపు ప్రాంతాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ముందస్తు చర్యలు చేపట్టాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి అన్నారు. శుక్రవారం బీజేపీ తార్నాక డివిజన్ అధ్యక్షుడు రాముపర్మ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు లాలాపేట్‌లోని వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించి అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వరద ముంపు ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతోపాటు, పూర్తిగా దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వేణు యాదవ్, వెంకటేశ్‌గౌడ్, పోచయ్య యాదవ్, ప్రకాష్ గౌడ్, బిక్షపతి యాదవ్, రామకృష్ణ, శ్రీనివాసచారి, వేణు, ఉపేందర్ పాల్గొన్నారు.

అధిక డొనేషన్లు వసూలు చేస్తున్న ఇంజనీరింగ్ కాలేజీలపై చర్యలు తీసుకోండి

హైదరాబాద్ సిటీ, జూన్ 14(ఆంధ్రజ్యోతి): అధిక డొనేషన్లు వసూలు చేస్తున్న ఇంజనీరింగ్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని ఇండియన్ స్టూడెంట్స్ యూనియన్ (ఐఎస్‌యూ) డిమాండ్ చేసింది. ఐఎస్‌యూ నేతలు శుక్రవారం ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఐఎస్‌యూ జాతీయ అధ్యక్షుడు పాపని నాగరాజు మాట్లాడుతూ.. అటానమస్ హోదా తెచ్చుకున్న ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు మేనేజ్‌మెంట్ కోటా సీట్లకు రూ.2లక్షలు మొదలుకొని రూ.26లక్షల దాకా డొనేషన్ల కింద దోచుకుంటున్నాయన్నారు. మేనేజ్‌మెంట్ కోటా భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వకుండానే కాలేజీల యాజమాన్యాలు సీట్లను భర్తీ చేసుకుంటున్నాయని ఆరోపించారు. ఉన్నతవిద్యామండలి చైర్మన్‌ను కలిసిన వారిలో ఐఎస్‌యూ రాష్ట్ర నాయకులు పి.వెంకటేష్‌గౌడ్, ముత్యాల సతీష్ కుమార్ తదితరులున్నారు.



ఉన్నత విద్యామండలి చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఐఎస్‌యూ నేతలు



శంకర్ యాదవ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఈటల రాజేందర్, హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్

శంకర్ యాదవ్ చిత్రపటానికి పలువురి నివాళి

మారేడుపల్లి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఇటీవల మరణించిన తలసాని శంకర్ యాదవ్ 5రోజుల కార్యక్రమానికి శుక్రవారం మారేడుపల్లి రాధిక కాలనీలో ఆయన నివాసంలో జరిగిన కార్యక్రమానికి మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్, మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ మధుసూధనాచారి, ప్రెస్ అకాడమి మాజీ చైర్మన్ అల్లం నారాయణ, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, పలువురు ప్రముఖులు హాజరై శంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్, మాజీ మంత్రిహరీష్ రావులు తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి తమప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.



అక్షరాభ్యాసం అనంతరం విద్యార్థులకు స్కూలు డ్రెస్సులు పంపిణీ చేస్తున్న ఆదం సంతోష్ కుమార్